తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్
మంగళవారం
28 అక్టోబర్ 2025

- కొత్త మున్సిపాలిటీలకు అభివృద్ధి పథం
- సీసీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణానికి వినియోగం
- సంక్షేమం, అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి
- మరిన్ని నిధుల కోసం వినతి




# మున్సిపాలిటీలకు రూ.45 కోట్ల నిధులు

## సీఎం రేవంత్‌కు నర్సింహ యాదవ్ కృతజ్ఞతలు

**శామీర్‌పేట్, అక్టోబర్ 27 (జనం సాక్షి):** తెలంగాణలో నూతనంగా ఏర్పాటైన మున్సిపాలిటీలకు సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం రూ.45 కోట్ల నిధులు మంజూరు చేయడంతో ప్రజలు, నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ నిధులతో కొత్త మున్సిపాలిటీలు అభివృద్ధి పథంలో దూసుకెళ్తాయని మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింహ యాదవ్ తెలిపారు. సోమవారం శామీర్‌పేట్‌లోని ప్రెస్ క్లబ్‌లో అలియాబాద్, మూడుచింతలపల్లి మున్సిపాలిటీ కాంగ్రెస్ అధ్యక్షులతో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అలియాబాద్, మూడుచింతలపల్లి, ఎల్లంపేట మున్సిపాలిటీలకు ఒక్కొక్క దానికి రూ.15 కోట్ల చొప్పున మొత్తం రూ.45 కోట్ల నిధులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు విడుదల చేశారని నర్సింహ యాదవ్ వెల్లడించారు. ఈ నిధులతో సీసీ రోడ్ల నిర్మాణం, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థలు, చెరువుల మరమ్మతులు, గ్రామాల మధ్య లింక్ రోడ్ల నిర్మాణం వంటి అభివృద్ధి పనులను చేపట్టవచ్చని ఆయన సూచించారు. కొత్తగా ఏర్పడిన మున్సిపాలిటీలకు నిధుల కొరతను గుర్తించి, సీఎం రేవంత్ రెడ్డి సత్వర స్పందనతో నిధులు మంజూరు చేశారని కొనియాడారు.

కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమాన్ని రెండు కళ్లుగా భావిస్తుందని, కొత్త మున్సిపాలిటీల అభివృద్ధి, సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని నర్సింహ యాదవ్ పేర్కొన్నారు. అదనంగా, కొత్త మున్సిపాలిటీలకు ప్రత్యేక నిధుల (స్పెషల్ గ్రాంట్) మంజూరు కోసం ఇన్‌చార్జ్ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, మేడ్చల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్‌లకు వినతులు సమర్పించనున్నట్లు తెలిపారు. రాబోయే స్థానిక, మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తన సత్తా చాటి విజయభేరి మోగిస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి మరో పదేళ్లు ముఖ్యమంత్రిగా కొనసాగుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అలియాబాద్ మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు తుంకి రమేష్, మూడుచింతలపల్లి మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు దోసకాయల వెంకటేష్, సొసైటీ డైరెక్టర్ తుంకి బిక్షపతి, మాజీ వైస్ ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

## ఈడబ్ల్యుఎస్ కాలనీలో వికలాంగులకు, వయోవృద్ధులకు వీల్ చైర్స్ పంపిణీ చేసిన యూత్ ఫర్ సేవాసంస్థ

### ముఖ్య అతిధిగా పాల్గొన్న వి. హనుమాన్




**ఘట్కేసర్, అక్టోబర్, 27 (జనం సాక్షి):** మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ మున్సి పాలిటీలోని ఇ డబ్ల్యు ఎస్ కాలనీలో గల వివేకానంద యువజన సంఘం మైదానంలో యూత్ ఫర్ సేవ ఆధ్వర్యంలో 15 మంది వికలాంగులకు వయోవృద్ధులకు వీల్ చైర్స్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్ర మానికి వి. హనుమాన్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ కార్యక్రమంలో యూత్ ఫర్ సేవ తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ ఇంచార్జ్ మెంగ అర్విండ్ మాట్లాడుతూ.. ప్రపంచంలోనే అత్యంత పెద్దదైన సేవా సంస్థ, అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుందని, ప్రజలందరూ వాటిని ఉపయోగించుకోవా లని కోరారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు కె.ఆంజనేయులు, శశిధరన్, సోమసాని రమేష్, బర్ల దేవేందర్, భూషణం,పి.సాయి కృష్ణ, అంకం చందు, ఉదయ్, సురేష్, సుమిత్ లు పాల్గొన్నారు.

# కొండాపూర్‌లో ఐటీఐ కళాశాల ప్రారంభానికి సన్నాహాలు

- పేద విద్యార్థులకు అన్ని వసతులతో కూడిన విద్యా సౌకర్యం
- విద్యతో వ్యక్తిగత, సామాజిక, ఆర్థిక అభివృద్ధి
- సాంకేతిక నైపుణ్యాలతో ఉపాధి అవకాశాలు
- ప్రభుత్వ సహకారంతో కళాశాల అభివృద్ధి : ముల్లి పావని



**ఘట్కేసర్, అక్టోబర్ 27 (జనం సాక్షి):** మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలోని కొండాపూర్‌లో ఏర్పాటు కానున్న ఐటీఐ కళాశాలను ఘట్కేసర్ మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ అధికారులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, త్వరలో ప్రారంభం కానున్న ఈ కళాశాల పేద, మధ్యతరగతి విద్యార్థుల అవసరాలకు అనుగుణంగా అన్ని వసతులతో, ఆధునిక విద్యా పరికరాలతో సిద్ధంగా ఉండాలని సూచించారు. విద్యార్థులకు మంచి ప్యాకేజీలతో ఉపాధి అవకాశాలు అందించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

విద్య అనేది వ్యక్తిగత, సామాజిక, ఆర్థిక అభివృద్ధికి పునాదిగా నిలుస్తుందని, ఇది జ్ఞానం, నైపుణ్యాలు, మంచి అలవాట్లు, విలువలను అందిస్తుందని ఆమె పేర్కొన్నారు. విద్య వ్యక్తుల జీవితాలను మెరుగుపరచడమే కాక, సమాజంలో సరైన నిర్ణయాలు తీసుకోవడానికి, పేదరికం తగ్గించడానికి, దేశ అభివృద్ధికి దోహదపడుతుందని వివరించారు. విద్య ఆలోచనా శక్తిని, వివేచనను మెరుగుపరుస్తుందని, వ్యక్తిత్వం, విలువలు, ప్రపంచ దృక్పథాన్ని రూపొందిస్తుందని తెలిపారు. సమస్యల పరిష్కారం, సృజనాత్మకత, నైతిక నిర్ణయాలకు విద్య దోహదపడుతుందని చెప్పారు. సామాజిక పురోగతిలో విద్య కీలక పాత్ర పోషిస్తుందని, సమాజానికి అవసరమైన జ్ఞానం, నైపుణ్యాలను అందించి సామాజిక స్థిరత్వానికి తోడ్పడుతుందని ఆమె అన్నారు. పౌరుల హక్కులు, విధులను అర్థం చేసుకోవడానికి, బాలికలు, వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి విద్య దోహదపడుతుందని, సమానత్వాన్ని పెంపొందిస్తుందని వివరించారు. విద్య అనేది వ్యక్తిని, సమాజాన్ని మెరుగుపరిచే శక్తివంతమైన సాధనమని, జీవితాంతం నేర్చుకోవడానికి, అభివృద్ధి చెందడానికి దోహదపడుతుందని అన్నారు. కళాశాల అభివృద్ధికి ప్రభుత్వం ఎల్లప్పుడూ సహకారం అందిస్తుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ మచ్చందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ రమేష్, అసిస్టెంట్ డైరెక్టర్ ఉపేందర్ రావు, రెడ్డి (ఏపీపీ) హైదరాబాద్ ఎస్ రాజా, ప్రిన్సిపాల్ శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

## డంపింగ్ యార్డ్ వలన జగద్గిరిగుట్ట ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు

### సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు ప్రవీణ్



**కుత్బుల్లాపూర్ అక్టోబర్ 27( జనం సాక్షి) :** జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని హెచ్ఎంటి ఖాళీ స్థలంలో డంపింగ్ వలన ప్రజలు, పాదాచారులు, వాహన దారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సిపిఐ కుత్బుల్లాపూర్ మండల కార్యవర్గ సభ్యులు ఆకు బత్తిని ప్రవీణ్ సోమవారం పత్రిక ప్రకటనలో తెలిపారు. ప్రతినిత్యం ఈ రహదారి నుండి షాపూర్ వరకు వేలాది వాహనాలు తిరుగుతాయని, చుట్టూ పక్కల బస్తీల్లో వేల కుటుంబాలు నివాసముంటున్నా యన్నారు. రోజు వివిధ ప్రాంతాల నుండి చెత్త సేకరించిన వాహనాలు ఇక్కడకు వచ్చి చెత్తను డంప్ చేసే సమయంలో రాంకీ యాజమాన్యం, మున్సిపల్ అధికారుల అశ్రద్ధ వల్ల నిత్యం అక్కడ ప్రజలు ట్రాఫిక్ ఇబ్బందు లను, కుక్కల పందుల దాడులను ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. అదే విధంగా చేత సేకరణ వాహనదారులు రోడ్లపై చేతను వేసి వెళ్ళడం వల్ల స్థానికంగా విపరీతమైన దుర్గంధభరితమైన వాసన,దోమల బెడద వల్ల స్థానిక ప్రజలకు డెంగ్యూ, మలేరియా లాంటి వైరల్ సీజనల్ జ్వరాలతో నరకయాతన అనుభవిస్తున్నారన్నారు..ప్రజల సౌకర్యం కోసం ఏర్పాటు చేసిన డంపింగ్ యార్డు నేడు ప్రజలకు గుదిబండలా మారిందని ప్రజలు వాపోతున్నారు. ఎవరైనా మర్చిపోయి రోడ్డు పైన చెత్త వేస్తే ఫైన్ వేసే అధికారులు ఇప్పుడు చెత్త సేకరణ వాహనాలు రాంగ్ రూట్లో ఆపిన,చెత్త ను రోడ్లపై వేసినా ప్రజలకు ఇబ్బందులు కలిగించినా అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహ రించడం దేనికి సంకేతం అని ఘాటుగా ప్రశ్నించారు. ఇకనైనా అధికారులు, యాజమాన్యం ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని ఈ సమస్యను వెంటనే పరిష్కరించాలని కోరారు.లేనిపక్షంలో ప్రజలతో మమేకమై సిపిఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

## పట్నం చెరువు కట్టను సుందరీకరణగా మారుస్తాం

- త్వరలో రూ.18 కోట్ల వ్యయంతో పనులు చేపడతాం
- ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి



**ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 27 (జనంసాక్షి) :** ఇబ్రహీంపట్నం చెరువు కట్టను సుందరీకరణగా మారుస్తామని ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు. సోమవారం ఇబ్రహీంపట్నం చెరువు కట్ట సుందరీకరణ పనులపై పలు శాఖల అధికారులతో కలిసి ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి చెరువు కట్టను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... రానున్న రోజుల్లో ఇబ్రహీంపట్నం చెరువు కట్ట రూపురేఖలు మారుతాయని చెప్పారు. త్వరలో రూ.18 కోట్ల రూపాయల వ్యయంతో చెరువు కట్ట సుందరీకరణ పనులు చేపట్టనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. నియోజకవర్గంలో వందలాది కోట్ల రూపాయలతో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేయడం జరుగుతుందన్నారు. రానున్న రోజుల్లో నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తానని తెలిపారు. ఇబ్రహీంపట్నం చెరువు కట్టపైన జరుగుతున్న ప్రమాధాలను నివారించే క్రమంలో ఉప్పరిగూడ కూడలిలో అండర్ పాస్ లేదంటే ఫ్లైఓవర్ నిర్మాణానికి ప్రణాళిక సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్,ఎస్ఈ శ్రీనివాస్, ఆర్,బీ,ఎస్ఈ రవిశంకర్, హెచ్ఎండిఏ ఈఈ రజిత, హెచ్ ఆర్డిసిఎల్ ఈఈ మహబూబ్ మియా, పిఆర్ ఈఈ సుదర్శన్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ సత్యనారాయణ రెడ్డి, తహశీల్దార్ అనిత, ఏసీపీ రాజు, ట్రాఫిక్ ఏసీపీ చంద్రశేఖర్, సీఐ మహేందర్ రెడ్డి పాల్గొన్నారు.

## అంగన్వాడి భవన నిర్మాణానికి శంకుస్థాపన



**కొడంగల్, అక్టోబర్ 27 (జనంసాక్షి):** కొడంగల్ పట్టణ కేంద్రంలో 12వ వార్డులో అంగన్‌వాడీ-1 భవన నిర్మాణానికి 20 లక్షల రూపాయలతో శంకుస్థాపన చేశారు. అక్కడికి వచ్చిన నాయకులకు శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమానికి కొడంగల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నందారం ప్రశాంత్, మాజీ ఎంపీపీ ముద్దప్ప దేశ్ముఖ్ ,కొడంగల్ టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు నయీమ్,పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ దాము మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ ఉషారాణి , మండల ప్రచార కార్యదర్శి సోమశేఖర్, మార్కెట్ డైరెక్టర్ ఆసిఫ్ ఖాన్, కౌన్సిలర్ శంకర్ నాయక్, దస్తప్ప, రమేష్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి శ్రీకాంత్ రెడ్డి ఆర్థిక సహాయం



**మర్పల్లి అక్టోబర్ 27 (జనంసాక్షి):** మర్పల్లి మండల పరిధిలోని జంషాద్ పూర్ గ్రామానికి చెందిన మ్యాతారి అంతయ్య ఆకస్మికంగా మరణించడం జరిగింది. సోమవారం ఇట్టి విషయం బిఆర్ఎస్ పార్టీ నాయకుల ద్వారా తెలుసుకున్న మర్పల్లి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అంత్యక్రియల కొరకు 5000/- రూపాయలు ఆర్థిక సహాయం పంపడంతో జంషాద్ పూర్ మాజీ ఉప సర్పంచ్ ప్రభు యాదవ్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో గొల్ల దత్తు, గొల్ల కిష్టయ్య, గొల్ల సుభాష్, మ్యాథరి నరసింహులు, మ్యాథరి రాములు, సమ్మయ్య, నరేష్ యాదవ్ పాల్గొన్నారు.

## తిరుమల హిల్స్ ప్రభుత్వ భూమి రక్షణపై హెడ్రా కమిషనర్‌ను కలిసిన అసోసియేషన్ సభ్యులు

**రాజేంద్రనగర్, అక్టోబర్ 27 (జనంసాక్షి):** తిరుమల హిల్స్ అసోసియేషన్ సభ్యులు, ఫెడరేషన్ అధ్యక్షుడు అర్వపల్లి వంశీ ఆధ్వర్యంలో, హైడ్రా కమిషనర్ రంగనాథ్‌ను కలిసి 90 కోట్ల విలువైన మణికొండలోని ప్రభుత్వ భూమి రక్షణ, అభివృద్ధి అంశాలపై చర్చించారు. అసోసియేషన్ అధ్యక్షుడు డా. పి. అవినాష్, ఉపాధ్యక్షుడు భరత్ కుమార్ యాదవ్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రావు, సభ్యుడు రంగాచారి పాల్గొన్న బృందం 1054 గజాలకు ఫెన్సింగ్ పూర్తి చేయాలని, వాకింగ్ ట్రాక్, పిల్లల ఆట స్థలం, బహిరంగ జిమ్ వంటి పార్క్ సదుపాయాలు అభివృద్ధి చేయాలని కోరింది. కమిషనర్ రంగనాథ్ సానుకూలంగా స్పందించి, తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. త్వరలో స్థలాన్ని స్వయంగా పరిశీలిస్తానని హామీ ఇచ్చారు. అదనంగా ఫెన్సింగ్ పూర్తిచేయడం, హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా, తిరుమల హిల్స్ రక్షణలో సహకరించిన హైడ్రా సీనియర్ ఇన్‌స్పెక్టర్ రాజశేఖర్‌ను బృందం సత్కరించింది. ప్రభుత్వ ఆస్తుల రక్షణలో కృషి చేసిన హైడ్రా అధికారులకు వంశీ కృతజ్ఞతలు తెలిపారు.



# యాదవుల సదరు పండుగ సాంస్కృతికి సాంప్రదాయం

- చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య
- అఖిలభారత యాదవ సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవి యాదవ్
- మొయినాబాద్ లో ఘనంగా సదర్ ఉత్సవాలు



**మొయినాబాద్ అక్టోబర్ 27 (జనంసాక్షి):** యాదవుల సాంస్కృతి సాంప్రదాయాల పండుగ సదర్ పండుగ అని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అఖిలభారత యాదవ సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముదిగొండ రవి యాదవ్ బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కొంపల్లి అనంతరెడ్డిలు అన్నారు. మొయినాబాద్ మండల కేంద్రంలో మండలంలోని ఆయా గ్రామాల నాయకులు యాదవ సంఘం సభ్యులు కలిసి సదరు ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సదరు ఉత్సవంలో వారు పాల్గొని దున్నపోతులకు ప్రత్యేక పూజలు నిర్వహించి మాట్లాడుతూ.. యావత్ ప్రపంచంలోనే యాదవులు శ్రీకృష్ణుని వారసులుగా వస్తున్నారని అన్నారు. యాదవులు ప్రతి దీపావళి పండుగ మరసటి రోజు దున్నపోతులతో సదరు ఉత్సవాన్ని ఆదర్శంగా నిర్వహించుకోవడం వస్తుందని తెలిపారు. అందులో భాగంగా మొయినాబాద్ మండలంలోని ఆయా గ్రామాల నుంచి దున్నపోతులను ర్యాలీగా తీసుకువచ్చి మండల కేంద్రంలో సదరు ఉత్సవాన్ని నిర్వహించడం వారిని అభినందించారు. యాదవులందరూ ఐక్యతకు ప్రతికగా సదర్ పండుగ నిలవడం ఎంతో గొప్ప విశేషమని తెలిపారు. గతంలో సదర్ పండుగను నారాయణగూడలో అప్పటి యాదవులు కలిసి నిర్వహించేవారని అన్నారు. ప్రస్తుతం గ్రామ గ్రామాన వాడవాడల సదరు ఉత్సవాన్ని పెద్ద ఎత్తున నిర్వహించుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం లక్ష్మీపతి యాదవ్, రవి యాదవ్, హిమాయత్ నగర్ శాంతి యువజన సంఘం అధ్యక్షుడు కుమ్మరి విఠల్, ఎలుగేపల్లి శ్రీనివాస్ యాదవ్, మహేందర్ ముదిరాజ్ కొత్తపల్లి తిరుపతిరెడ్డి, హనుమంతు యాదవ్, శ్రీనివాస్ యాదవ్, మల్లేష్ యాదవ్, వివిధ గ్రామాల యాదవ సంఘం సభ్యులు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఫ్రీ రిపబ్లిక్ డే పరేడ్ క్యాంపు కు పి. మీనా ఎంపిక
### కళాశాల ప్రిన్సిపాల్ డా.పి.సురేష్ బాబు



**హయత్ నగర్, అక్టోబర్ 27 (జనంసాక్షి):** ఫ్రీ రిపబ్లిక్ డే పరేడ్ క్యాంపు 2025 కు హయత్ నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ 2 వాలంటీర్ పి. మీనా, బీకాం తృతీయ సంవత్సరం విద్యార్థిని ఎంపిక అయ్యారని కళాశాల ప్రిన్సిపాల్ డా. పి. సురేష్ బాబు తెలిపారు. గుజరాత్ రాష్ట్రం పటాన్ లోని హేమ చంద్రాచార్య నార్త్ గుజరాత్ విశ్వవిద్యాలయం లో అక్టోబర్ 31 నుండి నవంబర్ 9 వరకు జరిగే వెస్ట్ జోన్ ఫ్రీ రిపబ్లిక్ డే పరేడ్ క్యాంప్ నిర్వహిస్తారని వారు తెలియజేశారు. అక్కడ పది రోజుల పాటు జరిగే శిక్షణలో పాల్గొంటుందనివారు అన్నారు. ఈ సందర్భంగా మీనా ను ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ ఎస్ శారదా దేవి, డాక్టర్ ఇ.యాదగిరి రెడ్డి, అధ్యాపకులు డాక్టర్ పి రమాదేవి, డాక్టర్ ఎస్. సుబ్రహ్మణ్యం, బాల, ఎన్ సి సి ఆఫీసర్ డాక్టర్ ధనరాజ్, లైబ్రేరియన్ డాక్టర్ ఏ. దుర్గాప్రసాద్ లు అభినందించారు.

# శామీర్ పేట పెద్ద చెరువులో ఘనంగా చట్ పూజలు

**శామీర్ పేట్ (జనంసాక్షి):** శామీర్పేట పెద్ద చెరువులో ఉత్తర భారతీయ మహిళలు చట్ పూజలను అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు.సోమవారం ఉమ్మడి శామీర్ పేట మండలంలోని మార్వాడిలు అలాగే నగరంలోని ఉత్తర భారతీయులు ప్రతిఏటా ఆనవాయితీగా వారు జరుపుకునే చట్ పూజలను శామీర్ పేట పెద్ద చెరువులో అంగరంగ వైభవంగా జరుపు కున్నారు. దీపావళీ అనంతరం ఆరు రోజుల తర్వాత ఉత్తర భారతీయ మహిళలు, పురుషులు చెరువుల వద్దకు వచ్చి వారి ఆచారం ప్రకారం చెరువులో స్నానాలు ఆచరించి నిష్టగా ఉప వాసలు చేసి భక్తి శ్రద్దలతో సంధ్యావందనం చేశారు. గంగమ్మకు హారతులు, అర్చనలు చేసి నైవేద్యాలు సమర్పించారు. మంగళవారంతో ఉపవాస దీక్షలు ముగుస్తాయని దీంతో చట్ పూజలు కూడ ముగిస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున ఉత్తర భారతీయులు, మహిళలు, పురుషులు, చుట్టు పక్కల గ్రామాల మార్వాడీలు, యువతులు, పాల్గొన్నారు.



# శంషాబాద్‌లో యువతి అదృశ్యం



**రాజేంద్రనగర్, అక్టోబర్ 27 (జనంసాక్షి):** ఇంటి నుండి “పాలు తెస్తానని” చెప్పి బయటకు వెళ్లిన యువతి అదృశ్యమైన ఘటన శంషాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. శంషాబాద్ రూరల్ ఇన్స్పెక్టర్ నరేందర్ రెడ్డి ప్రకారం తేదీ: 27.10.2025 ఉదయం 7:30 గంటల సమయంలో తన్వీర్ ఫాతిమా (20), శంషాబాద్ ప్రాంతంలోని తన ఇంటి నుండి “పాలు తెస్తానని” చెప్పి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. కుటుంబ సభ్యులు ఎంత వెతికినా ఆమె ఆచూకి లభించలేదు. ఇంటి సమీపంలోని సీసీటీవీ ఫుటేజ్ లో ఆమె ఒక ఆటోలో వెళ్లడం కనిపించింది. ఫిర్యాదుదారుడు ఆమె అదృ శ్యం వెనుక బహదూర్ పుర కు చెందిన మహమ్మద్ ముస్తఫా పై అను మానం వ్యక్తం చేశాడు. అదృశ్యమైన యువతి ఎత్తు 4.8 అడుగులు, తెల్లని వర్ణం, ఎరుపు కుర్తా, ప్యాంట్, తెలుపు దుపట్టా ధరించి, హిందీ, ఉర్దూ మాట్లాడుతుంది.ఇన్స్పెక్టర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## కార్తీక వన భోజనం కార్యక్రమంలో పాల్గొన్న కొలుకుల జైహింద్



**కుత్బుల్లాపూర్ అక్టోబర్ 27 (జనంసాక్షి) :** కార్తీక మాసాన్ని పురస్కరించుకుని జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని భూదేవి హిల్స్ రోడ్డు నెంబర్ 2లో కుల మతాలకతీతంగా నిర్వహించిన వనభోజన కార్యక్రమానికి స్థానిక నాయకులు కొలుకుల జైహింద్ ముఖ్యఅతిథిగా హాజరై వన భోజన కార్యక్రమాన్ని ప్రారం భించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుల మతాలకు అతీతంగా బస్తీ ప్రజలు ఒకచోట వనభోజనాలను ఏర్పాటు చేసుకోవడాన్ని ఆయన ప్రశం సించారు. ఈ కార్యక్రమంలో విటల్ ముదిరాజ్, మల్లేశ్వరరావు, డాక్టర్ శ్రీని వాస్, శ్రీను, హనుమంతు, బసవరాజు పాల్గొన్నారు.

# ఘనంగా సదర్ ఉత్సవాలు

**యాచారం,అక్టోబర్ 27 (జనంసాక్షి):** యాచారం మండల పరిధిలోని నందివనపర్తి గ్రామంలో ఆదివారం రాత్రి యాదవ సంఘం అధ్యర్యంలో సదర్ ఉత్సవాలు అంగరంగ వైభవం గా నిర్వహించారు. దున్నపోతుల విన్యాసాలు పలువురిని ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు అంజయ్య యాదవ్, మాజీ సర్పంచ్ రాయికంటి విజయకుమార్, మాజీ ఎంపిటిసి కొంగరి యాదగిరి, న్యాయవాదులు యాదయ్య గౌడ్, ముద్దం వెంకటేష్ యాదవ్, గ్రామస్తులు యాదవ సంఘం అధ్యక్షులు గణేష్ పాల్గొన్నారు.



# డైరెక్టర్లు ఆలయ అభివృద్ధికి కృషి చేయాలి

- మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కేఎల్ఆర్



మహేశ్వరం,అక్టోబర్ 27 (జనంసాక్షి): సూర్యగిరి ఎల్లమ్మ తల్లి దేవాలయం నూతన డైరెక్టర్లందరూ ఆలయ అభివృద్ధికి కృషి చేయాలని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కేఎల్ఆర్ అన్నారు. సోమవారం తుక్కుగూడ మున్సిపాలిటీలోని శ్రీ సూర్యగిరి ఎల్లమ్మ తల్లి దేవాలయంలో ఆలయ డైరెక్టర్ల ప్రమాణ స్వీకారానికి హాజరయ్యారు.సూర్యగిరి ఎల్లమ్మ తల్లి దేవాలయ ఫౌండర్ అఫ్ చైర్మన్ గా రెడ్డిగల్ల రత్నం, డైరెక్టర్లుగా మద్దుల చంద్రశేఖర్ రెడ్డి,గోనెమోని బాలరాజ్, పోటోల్ల అర్జున్, తోడేటి గోవర్ధన్ రెడ్డి, ఎరుకల శ్రీలత, కొట్టగల్ల పల్లవి ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కేఎల్ఆర్ మాట్లాడుతూ... ఎల్లమ్మ తల్లి ఆలయ కమిటీలో అన్ని వర్గాల వారికి ప్రాధాన్యత కల్పించామన్నారు.ఆలయ కమిటీ సభ్యులందరూ నిజాయితీగా పనిచేయాలన్నారు. భక్తులకు ఇబ్బందులు లేకుండా అమ్మవారి దర్శన భాగ్యం కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఈవో మోహన్ రావు,దేవాదాయశాఖ అధికారి ప్రణీత్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు దేప భాస్కర్ రెడ్డి,పీసీసీ ప్రధాన కార్యదర్శి ఏనుగు జంగారెడ్డి,మహేశ్వరం మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణా నాయక్,వైస్ చైర్మన్ యాదయ్య, డైరెక్టర్లు మాధవరెడ్డి ,విష్ణు వర్ధన్ రెడ్డి,నాయకులు జానకీ రామ్,బొక్క జంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పోయిన సెల్ ఫోన్లను రికవరీ చేసిన

## పెద్దేముల్ పోలీసులు



పెద్దేముల్ అక్టోబర్27 (జనంసాక్షి) : పోయిన సెల్ ఫోన్లను రికవరీ చేసిన పెద్దేముల్ పోలీసులు టెలికమ్యూ నికేషన్స్ విభాగం సీఈఐఆర్ పోర్టల్ను ఉపయోగించి పెద్దేముల్ పోలీసులు సెల్ ఫోన్లను రికవరీ చేశారు. పెద్దేముల్ మండల నికి సంబంధించిన ఏడుగురి సెల్ ఫోన్లు కొన్ని నెలల క్రితం పోయాయి వారు పెద్దేముల్ పోలీసులకు ఫిర్యాదు చేయగా వారు సీఈఐఆర్ పోర్టల్ ను ఉపయోగించి సెల్ ఫోన్ లను ట్రాక్ చేసి సోమ వారం పెద్దేముల్ ఎస్సై వేణు కుమార్ పోలీస్ స్టేషన్ కి పిలిచి సెల్ ఫోన్ పోగొట్టుకున్న ఫిర్యాదుదారులకి అందజేశారు. ఈ సందర్భంగా పెద్దేముల్ ఎస్సై వేణు కుమార్ మాట్లాడుతూ. దొంగిలించబడిన తప్పిపోయిన మొబైల్ ఫోన్ యొక్క ఇంటర్నేషనల్ మొబైల్ ఎక్విప్మెంట్ ఐడెంటిటీ ఐఎం ఈ.ఐ.నంబర్ ను బ్లాక్ చేయడం ద్వారా సీఈఐఆర్ పోర్టల్ పని చేస్తుందన్నారు. ఇది దేశంలోని ఏ సెల్యులార్ నెట్వర్క్లో నూ ఫోన్ను ఉపయోగించకుండా నిరోధిస్తుందనీ తెలియపరిచారు. ఐఎంఈఐ నంబర్ని ఉపయోగించి ఫోన్ను ట్రాక్ చేయవచ్చనీ తెలిపారు. ఈ మొబైల్స్ రికవరీలో సహకరించిన మా సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ మహమ్మద్ రఫీ, రైటర్ గోపి కి,అభినం దనాలు తెలియజేశారనారు.అనంతరం సెల్ ఫోన్ పోగొట్టుకున్న ఫిర్యాదుదారులు వారి ఫోన్లో లభించడంతో సంతోషం వ్యక్తం చేసి పెద్దేముల్ పోలీసులపట్ల హర్షం వ్యక్తం చేస్తూ వారికి ధన్యవాదాలు తెలిపారు.



కాప్రా (జనంసాక్షి): రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను సోమవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు పత్తి కుమార్ మర్యాదపూర్వకము కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో దళిత సమస్యలు పరిష్కరించాలని మంత్రి త్వరగా సానుకూలంగా స్పందించారు. కలిసిన వారిలో కామారెడ్డి జిల్లా యస్సీ సెల్ అధ్యక్షులు మద్దెల భాగయ్య,హైదరాబాద్ జిల్లా యస్సీ సెల్ అధ్యక్షులు బొమ్మల సుదీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# శేరిలింగంపల్లి పట్టణంలో వైభవంగా స్వయంసేవకుల కవాతు



శేరిలింగంపల్లి, అక్టోబర్ 27 (జనంసాక్షి) : రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్.ఎస్.ఎస్) శతాబ్ది ఉత్సవాలలో భాగంగా శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలో సోమవారం నగర్ స్వయంసేవకుల పథ ఘట్టన సంచలన కార్యక్రమం వైభవంగా కొనసాగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సికింద్రాబాద్ విభాగ్ బౌద్ధిక్ ప్రముఖ్ అచ్చవెల్లి భాను ప్రకాష్ హాజరై కవాతు కార్యక్రమాన్ని లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వక్తలతో కలిసి ఆయన మాట్లాడుతూ శేరిలింగంపల్లి పట్టణం పరిధిలో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ కార్యకర్తల కవాతు కార్యక్రమం ఎంతో స్ఫూర్తివంతంగా, కన్నులపండువగా జరగడం ఆహ్వానించదగ్గ పరిణామం అన్నారు. పదఘట్టన కార్యక్రమంలో పాల్గొన్నవారికే కాకుండా చూసేవారికి కూడా ఉత్సాహాన్నిచ్చే విధంగా కవాతు కార్యక్రమం ఆద్యంతం కొనసాగిం దన్నారు. హిందూ సంఘటన కోసం రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ప్రారంభించబడిందని అన్నారు. సంఘ్ స్వయంసేవకులకు క్రమశిక్షణ, దేశభక్తి వంటి ఉన్నతమైన సద్గుణాలు అలవడే విధంగా శిక్షణనిస్తుందని అన్నారు. సంఘం అంచెలంచెలుగా ఎదుగుతూ అనేక సామాజిక సేవా కార్యక్రమాలు, అభ్యుదయ కార్యక్రమాలు నిర్వహిస్తూ వస్తుందన్నారు. కన్యాకుమారిలోని స్వామి వివేకానంద స్మారక కేంద్రం, శ్రీశైలంలోని ఛత్రపతి శివాజీ స్ఫూర్తికేంద్రం, అయోధ్యలోని భవ్యమైన శ్రీరామ మందిరం సంఘ కృషివల్లనే నిర్మించబడ్డాయని వివరించారు. తిరుమల పవిత్రత ఏడుకొండలుగా కాక రెండు కొండలకు పరిమితం చేయాలన్న ప్రతిపాదన రామసేతు విధ్వంస ప్రతిపాదన సంఘ ఉద్యమాలవల్ల ఆగాయని పునరుద్ఘాటించారు. సంఘం పనిని సమాజమంతాకలిసి వేగంగా ముందుకు తీసుకువెళ్లి భారతదేశాన్ని తిరిగి విశ్వగురువు స్థానంలో నిలపాల్సిన గురుతర బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని బౌద్ధిక్ ప్రముఖ్ అచ్చవెల్లి భాను ప్రకాష్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ విభాగ్ సహకార్యవాహ్ నారాయణ మూర్తి తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా తరువాత గణవేష్ (యూనిఫామ్) ధరించిన స్వయంసేవక్‌లు అందరూ కాళ్ళు, చేతులు ఒకేసారి, ఒకే విధంగా కదుపుతూ సైనిక కవాతులాగా మనోహరంగా పథసంచలన చేస్తూ గుల్మోహర్ చౌరస్తా నుడి ప్రారంభము అయి ప్రశాంతి నగర్, బాపు నగర్, గోపీనగర్, నెహ్రూ నగర్ , ఆదర్శనగర్ బస్తీ వీధుల్లో సంచరించారు. సంఘ ఘోష్ (ఆర్.ఎస్.ఎస్ మ్యూజికల్ బ్యాండ్) లయబద్ధంగా శబ్దం చేస్తూ పథసంచలనకి మరింత శోభను, కలను సంతరింపజేసిందన్నారు. పరమ పవిత్ర భగవాధ్వజాన్ని పుష్పాలంకృతమైన వాహనంలో ఊరేగింపుగా తీసు కొనిరాగా బస్తీవాసులు పూలుచల్లి అడుగడుగునా స్వాగతం పలికడం విశేషం.

# హైదర్‌షాకోట్ అంబేద్కర్ భవన్‌కు

## రూ.50 లక్షల నిధుల మంజూరు




రాజేంద్రనగర్, అక్టోబర్ 27 (జనంసాక్షి): హైదర్‌షాకోట్ గ్రామంలోని అంబేద్కర్ భవన్ నిర్మాణం పూర్తి చేయడానికి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ రూ.50 లక్షల నిధులు మంజూరు చేశారు. భవన పనులు త్వరగా పూర్తి చేయాలని మున్సిపల్ కమిషనర్ శరత్ చంద్ర కి ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా బండ్లగూడ జాగీర్ మాజీ డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్ రెడ్డి, 5వ వార్డు మాజీ కార్పొరేటర్ శ్రీనాథ్ రెడ్డి ఎమ్మెల్యే ని మర్యాదపూర్వకంగా కలసి భవనం పెండింగ్ పనుల కోసం నిధులు కోరగా, వెంటనే స్పందించి నిధులు మంజూరు చేశారు.నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్యే కి, మున్సిపల్ కమిషనర్ శరత్ చంద్ర కి, అలాగే కృషి చేసిన రాజేందర్ రెడ్డి, శ్రీనాథ్ రెడ్డి లకు అంబేద్కర్ సంఘం సభ్యులు, బస్తీ వాసులు కృతజ్ఞతలు తెలిపారు.

# కాంగ్రెస్ హామీలు మాటలకే పరిమితం

## మాజీమంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రా రెడ్డి

చేవెళ్ల, అక్టోబర్ 27 (జనంసాక్షి): కాంగ్రెస్ హామీలు మాటలకే పరిమితం అయ్యాయని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గులాబీ జెండా ఎగురవేసి కాంగ్రెస్ ప్రభుత్వానికి గుణపాఠం చెప్పాలని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం ఆమె నివాసంలో డీసీఎంఎస్ చైర్మన్ పట్నోళ్ల కృష్ణా రెడ్డి ఆధ్వర్యంలో అంతారం గ్రామానికి చెందిన ఆందాలుబాలన్న గౌడ్ వంద మంది గ్రామస్తులు సబితా ఇంద్రారెడ్డి, సత్యవతి రాథోడ్ సమక్షంలో బీఆర్ఎస్‌లో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా సబితాఇంద్రా రెడ్డి మాట్లాడుతూ... 22 నెలల కాంగ్రెస్ పాలనలో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, ఇచ్చిన హామీలు అమలు కాలేదని విమర్శించారు. బీఆర్ఎస్ శ్రేణులు ఐక్యంగా పనిచేసి రేవంత్ రెడ్డి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించాలని సూచించారు. కార్యక్రమంలో బాకపురం రామస్వామి, బాకపురం యాదమ్మ, బేగరి శేఖర్, ఖానపురం జంగయ్య, పాల్గొన్నారు.



# ఫంక్షన్ హాల్ ను ప్రారంభించిన

## ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



మహేశ్వరం,అక్టోబర్ 27 (జనంసాక్షి): మహేశ్వరం మండల కేంద్రం నుంచి తుమ్మలూరు వెళ్లే ప్రధాన రహదారి ప్రక్కన బీఆర్ఎస్ పార్టీ నాయకుడు కాకి కుమార్ ముదిరాజ్ నూతనంగా నిర్మించిన ఫంక్షన్ హాల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మాజీమంత్రి,మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి,మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి పాల్గొన్నారు. అనంతరం ఫంక్షన్ హాల్ నిర్వాహకుడు కాకి కుమార్ ముదిరాజ్ ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి,మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డిని శాలువతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రాజు నాయక్, నాయకులు కర్రోల్ల చంద్రయ్య ముదిరాజ్,అంబయ్య యాదవ్,దుద్దు కృష్ణ యాదవ్,మునగపాటి నవీన్,పలువురు బీఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రారంభమైన ఉమ్మడి రంగారెడ్డి జిల్లా

## పురుషుల ఖో - ఖో శిక్షణ శిబిరం



శామీర్ పేట్ (జనంసాక్షి): తుంకుంట మున్సిపాలిటీ పరిధిలోని జ డ్.పి. హై స్కూల్ గ్రౌండ్‌లో ఉమ్మడి రంగారెడ్డి జిల్లా పురుషుల ఖో – ఖో శిక్షణ శిబిరం జిల్లా ఖో–ఖో సంఘం ఉపాధ్యక్షుడు గుర్రం సత్తి రెడ్డి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ..పెద్దపల్లిలోని ఇండియా మిషన్ సెకండరీ స్కూల్ గ్రౌండ్ లో వచ్చేనెల 6వ తేదీ నుండి 9 వరకు జరిగేటటువంటి 58వ రాష్ట్ర స్థాయి సీనియర్ ఖో–ఖో పాల్గొనేటటువంటి ఉమ్మడి రంగా రెడ్డి జిల్లా పురుషుల జట్టుకు 10 రోజుల పాటు శిక్షణ ఇస్తున్నట్లు ఆయన తెలి పారు. ఈ శిక్షణా శిబిరంలో పాల్గొన్నటువంటి క్రీడాకా రులు సద్వినియోగపరుచుకోవాలని కోరారు. క్రీడాకారు లకు అన్ని రకాల సౌకర్యా లు సమకూర్చినట్లు ఆయన అన్నారు. ఈ కార్యక్రమం లో ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఖో–ఖో సంఘం కార్యనిర్వాహక కార్యదర్శి శ్రీనివాస్ యాదవ్, శిక్షణ శిబిరం ఇంచార్జ్ వినోద్ కుమార్, సందీప్ గౌడ్, సోమేశ్ యాదవ్, రఘు వర్ధన్ గౌడ్, క్రీడాకారులు పాల్గొన్నారు.

## శ్రీశైల మల్లన్నను దర్శించుకున్న డిప్యూటీ మేయర్ దంపతులు



**హైదరాబాద్ అక్టోబర్ 27 (జనంసాక్షి) :** కార్తీక మాసం తొలి సోమవారం సందర్భంగా గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి, టిటియుసి రాష్ట్ర అధ్యక్షులు మోతే శోభన్ రెడ్డితో కలిసి శ్రీశైలంలోని శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దంపతులు దేశ ప్రజల సుఖశాంతులు, అభ్యుదయం కోసం భగవంతుని ప్రార్థించారు.

## నవీన్ యాదవ్ తరపున శక్తి అభియాన్ బృందం ప్రచారం




**హైదరాబాద్ అక్టోబర్ 27 (జనంసాక్షి) :** జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌కు మద్దతుగా శక్తి అభియాన్ బృందం విశేషంగా ప్రచారం నిర్వహించింది. హైదరాబాద్ కోఆర్డినేటర్ మెర్సీ ప్రియాంక ఆధ్వర్యంలో, జూబ్లీ హిల్స్ కోఆర్డినేటర్లు రాచెల్ మెథారి, శ్రీవిద్య, ఆగ్నెస్ రీవ్స్ చురుకుగా పాల్గొని, కాంగ్రెస్ పార్టీ విజయానికి తమవంతు కృషిని సమర్పించారు.

## పోలీస్ అమరవీరుల త్యాగాలు మరువలేనివి

- ఏసిపి వెంకట్ రెడ్డి



**కాప్రా, అక్టోబర్ 2 (జనంసాక్షి) :** పోలీస్ అమరవీరుల స్మారక ఉత్సవాలలో భాగంగా కుషాయిగూడ పోలీసుల ఆధ్వర్యంలో సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కుషాయిగూడ ఎసిపి వై వెంకట్ రెడ్డి కుషాయిగూడ సిఐ భాస్కర్ రెడ్డి హాజరై సైకిల్ ర్యాలీ ప్రారంభించారు.. ర్యాలీ ఈసీఐఎల్ చౌరస్తా నుండి ప్రారంభమై, ఏఎస్ రావు నగర్ సిగ్నల్ వరకు వెళ్లి తిరిగి ఈసీఐఎల్ చౌరస్తా చేరుకుంది. కుషాయిగూడ ఏసిపి వై. వెంకటే రెడ్డి, కుషాయిగూడ సిఐ ఎల్. భాస్కర్ రెడ్డి వారు మాట్లాడుతూ పోలీసులు విధి నిర్వహణలో తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ప్రజలకు సేవలు అందించడం మరువలేనిదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు ఎన్ సుధాకర్ రెడ్డి, ఎన్. వెంకన్న, సతీష్, విజయ్ కుషాయిగూడ పీఎస్ సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్ సమస్యలపై జలమండలి డైరెక్టర్కు వినతి



**ఉప్పల్ అక్టోబర్ 27 (జనంసాక్షి):** ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే బేతి సుభాష్రెడ్డి ఈరోజు జలమండలి డైరెక్టర్ అశోక్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఉప్పల్ డివిజన్ పరిధిలోని పలు స్థానిక సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. జలమండలి డైరెక్టర్ సానుకులంగా స్పందించి సమస్యలపై చర్యలు తీసుకుంటామని చెప్పారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ బీజేపీ డివిజన్ అధ్యక్షుడు మారినేని ఫణీంద్ర, ప్రధాన కార్యదర్శి తీగ విఠల్రావు ముదిరాజ్ పాల్గొన్నారు.

## సీపీఐ శత జయంతి వార్షికోత్సవాలను జయప్రదం చేయాలి

- డిసెంబర్ 12-14 వరకు ఏఐవైఎఫ్ రాష్ట్ర స్థాయి వర్క్ షాప్
- రాష్ట్ర వర్క్ షాప్ గోడ పత్రిక విడుదల
- ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు, కార్యదర్శి వలి ఉల్లా ఖాద్రీ, కల్లూరు ధర్మేంద్ర




**హైదరాబాద్ అక్టోబర్ 27 (జనంసాక్షి) :** భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) శత జయంతి వార్షికోత్సవాలను జయప్రదం చేయాలని కోరుతూ అఖిల భార త యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో డిసెంబర్ 12-14 వరకు హైదరాబాద్ హిమాయత్ నగర్ లోని సత్యనారాయణ రెడ్డి భవన్‌లో మూడు రోజుల పాటు రాష్ట్ర స్థాయి వర్క్ షాప్ ను నిర్వహిస్తున్నట్లు, ఈ వర్క్ షాప్ కు సంబంధించిన గోడ పత్రికను ఏఐవైఎఫ్ రాష్ట్ర సమితి ఆధ్వర్య ంలో హిమాయత్ నగర్ లోని మక్ధూమ్ భవన్ లోని రాజ్ బహదూర్ హాల్లో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు, కార్యదర్శి వలి ఉల్లా ఖాద్రీ, కల్లూరు ధర్మేంద్ర. లు మాట్లాడుతూ భారత కమ్యూనిష్టు పార్టీ 1925 డిసెంబర్ 26న కాన్పూర్లో స్థాపించబడిందన్నారు, నాటి నుండి నేటి వరకు అంతరాలు లేని సమసమాజ స్థాపనే ధ్యేయంగా మొక్కవోని ధైర్యంతో అనేక కష్ట నష్టాలను ఎదుర్కొంటూ ప్రజా సమస్యలపై రాజీలేని ఉద్యమాలను నిర్మిస్తున్నదని. ప్రజా సంఘాల ఏర్పాటు ద్వారా కార్మిక, కర్షక, యువజన,విద్యార్థి, మహిళా, మేధావి, కవులు, కళాకారులు, దళిత బహుజనులు చైతన్యానికి అహర్నిశలు కృషి సాగిస్తుందన్నారు. ప్రజా ఉద్యమంలో భాగంగా అనేక కుట్రలను, రాజ్యహింసను ఎదుర్కొని ప్రజల పక్షాన ధృడంగా నిలబడిన పార్టీ సీపీఐ అని అన్నారు. ఇంతటి మహత్తర పోరాట పటిమ కలిగిన సీపీఐ ఈ 100 సంవత్సరాల చరిత్రను పౌరులకు తెలియజేసి ప్రజా బాహుల్యంలో ఎర్రజెండాను ముందుకు తీసుకెళ్లడానికి ఏఐవైఎఫ్ కృషి చేస్తుందన్నారు. అందుకే యువ కమ్యూనిస్టులుగా ఈ దేశంలో ప్రజల జీవన పరిస్థితులను,ఆర్థిక వనరులను మెరుగుపర్చాలని సీపీఐ ఆధ్వర్యంలో నిరంతరం అనేక పోరాటాలు నిర్మిస్తు న్నదన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల యువజన వ్యతిరేక విధానాలపై పోరా టాలు నిర్వహించాలని నిర్ణయించడం జరిగింది. ఈ వర్క్ షాప్ కు రాష్ట్ర నలుమూలల నుండి యువ కమ్యూనిస్టులు హాజరు అవుతారని వారు అన్నా రు. ఈ విడుదల కార్యక్రమంలో ఏఐవైఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నెర్లకంటి శ్రీకాంత్, రాష్ట్ర ఆఫీస్ బేరర్స్ బిజ్జ శ్రీనివాసులు,వెంకటేశ్వర్లు, లింగం రవి,శ్రీమాన్,చేపూరి కొండల్, కార్యవర్గ సభ్యులు రాజేష్ పాల్గొన్నారు.

## సాంకేతికంగా పారిశ్రామికరంగ అభివృద్ధి కోసం గీతాంజలి కాలేజీతో ఎంఓయు

- సిఐఎ అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి
- విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు

**కాప్రా, అక్టోబర్ 27 (జనంసాక్షి) :** ఇంజనీరింగ్ విద్యా సంస్థల సహకారంతో పారిశ్రామికరంగాన్ని సాంకేతికంగా మరింత అభివృద్ధి చేసేందుకు చర్లపల్లి పారిశ్రామికవేత్తల సంఘం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని చర్లపల్లి పారిశ్రామికవేత్తల సంఘం అధ్యక్షుడు డి.శ్రీనివాసరెడ్డి తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలోనే మోదటిసారిగా చర్లపల్లి పారిశ్రామికవేత్తల సంఘం కీసర మండలం చీర్యాలలోని గీతాంజలి ఇంజనీరింగ్ కాలేజీతో ఏమయు చేసుకుంది. సోమవారం చర్లపల్లి పారి శ్రామికవేత్తల సంఘం అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి గీతాంజలి ఇంజనీరింగ్ కాలేజ్ చైర్మన్ జీఅర్. రవీందర్ రెడ్డి ఎంఓ యు పై సంతకాలు చేసి మార్చుకున్నారు. ఈఎంఓ యుతో చర్లపల్లి పారిశ్రామికవాడలోని పరిశ్రమలకు కావాల్సిన మ్యాన్ పవర్ ను, సాంకేతికతను గీతాంజలి కాలేజ్ అందిస్తుంది. దీని కోసం ప్రత్యేకంగా వెబ్ సైట్ ఏర్పాటు చేసి చర్లపల్లి పారిశ్రామికవాడలోని పరిశ్రమలకు కావలిసిన మ్యాన్ పవర్. సాంకేతికతను వెబ్ సైట్ లో పొందుపరుస్తారు. ఈ వెబ్ సైట్ ను గీతాంజలి కాలేజీ విద్యార్థులు నేరుగా చూసి వారికి ఇష్టమైన పరిశ్రమతో పని చేయవచ్చని తెలిపారు.దింతో పరిశ్రమలకు కావాల్సిన మ్యాన్ పవర్ తో పాటు విద్యార్థులకు ఉద్యోగం లభిస్తుందని తెలిపారు. ఈసందర్భంగా శ్రీనివాసరెడ్డి, రవీందర్ రెడ్డి లు మాట్లాడుతూ ఈ ఎమ్ఓయుతో ఇరువురికి ప్రయోజనం



కలుగుతుందని రాష్ట్రంలోనే మోదటిసారిగా చర్లపల్లి పారిశ్రామికవేత్తల సంఘం ఎమయుకు శ్రీకారం చుట్టడం అభినందనీయమని అన్నారు. రానున్న రోజులలో ఈ రెండు సంస్థల మధ్య దృడమైన బందం పెరుగుతుందని దీంతో విద్యార్థులకు పారిశ్రామికవేత్తలకు ప్రయోజనం కలుగుతుందని అన్నారు. ఈకార్యక్రమంలో సీఐఎ సలహదారుడు జే.నరేందర్ రెడ్డి, గీతాంజలి విద్యాసంస్థల వైస్ చైర్మాన్ ఆర్. హరిచందర్ రెడ్డి, డైరెక్టర్ ఎస్. ఉదయ్ కుమార్. సిఐఎ ప్రతినిధులు సుధాకర్ రెడ్డి. గంగాధర్ బాబు. రాజు. వీర మోహన్. అవినాష్. అనంత్. శివ. లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ అమరవీరులకు ఘన నివాళి

### భారీ సైకిల్ ర్యాలి

**జవహర్ నగర్, అక్టోబర్ 27 (జనంసాక్షి):** రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు ఆదేశాల మేరకు పోలీస్ అమరవీరుల వారోత్సవాల సందర్భంగా జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో సోమవారం భారీ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాల యం వద్ద ప్రారంభమైన ర్యాలీ, ఫైరింగ్ కట్ట వరకు కొనసాగింది. మార్గమంతా పాల్గొన్న పోలీసులు, విద్యార్థులు పోలీస్ అమరవీరులకు జోహార్లు అంటూ నినాదాలు చేశారు. అమరుల త్యాగాలను స్మరించుకుంటూ వారికి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జవహర్ నగర్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ సైదయ్య మాట్లాడుతూ.. రాచకొండ కమిషనర్ ఆదేశాల మేరకు పోలీస్ అమరవీరుల వారోత్సవాలను ఘనంగా నిర్వహించాము . విధి నిర్వహణలో ప్రాణత్యాగం చేసిన అమరుల త్యాగం అందరికీ స్ఫూర్తి కావాలి. వారి ఆత్మలకు శాంతి చేకూరాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జవహర్ నగర్ ఇన్స్పెక్టర్ సైదాయ్యతో పాటు ర్యాలీలో ఎస్సైలు ఇద్రిస్ అలీ, రాము నాయక్, వేణుమాధవ్, మౌనిక, జవహర్ నగర్ పోలీస్ సిబ్బంది, పలు స్కూల్ విద్యార్థులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



## రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగాన్ని నిర్లక్ష్యం చేస్తుంది

### ఏబీవీపీ నగర కార్యదర్శి రాజేష్




**మహేశ్వరం,అక్టోబర్ 27 (జనంసాక్షి):** రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని మహేశ్వరం ఏబీవీపీ నగర కార్యదర్శి సునావత్ రాజేష్ అన్నారు. సోమవారం మహేశ్వరం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ముందు ఏబీవీపీ కార్యకర్తలు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా రాజేష్ మాట్లాడుతూ... రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న 8100 కోట్ల ఫీజు రియంబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఫీజు రియంబర్స్ మెంట్ ను రాష్ట్ర ప్రభుత్వం సకాలంలో విడుదల చేయకుండా పేద,మధ్యతరగతి కుటుంబాల విద్యార్థుల జీవితాలను అంధకారంలో నెట్టే కుట్ర చేస్తుందన్నారు. స్కాలర్ షిప్ విద్యార్థుల హక్కు అన్నారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు శ్రీకాంత్,గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మల్లన్న దేవుని కళ్యాణం

### వేముల మమత మహేష్ గౌడ్



**ఘట్కేసర్, అక్టోబర్, 27 (జనంసాక్షి):** మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ మున్సిపల్ పరిధి లోని ఘనపురం గ్రామ మాజీ సర్పంచ్ వేముల మమత మహేష్ గౌడ్ ఆదివారం వారి స్వగృహం లో శ్రీ శ్రీ శ్రీ మల్లన్న దేవుని కళ్యాణం వైభవంగా నిర్వహించారు. కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ కుర్ర శివ కుమార్ గౌడ్, బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ కొత్త కిషోర్ గౌడ్,టీం రేవంతన్న రాష్ట్ర నాయకులు సింగిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ నాయకురాలు మాచ వరలక్ష్మి, జిల్లా లీగల్ సెల్ అధ్యక్షులు వంగేటి ప్రభాకర్ రెడ్డి, బ్యాంక్ డైరెక్టర్ జడిగే రమేష్ యాదవ్, కీసరగుట్ట ఆలయ ధర్మకర్త సగ్గు అనిత, గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ డైరెక్టర్ చిలుకూరి మచ్చేందర్ రెడ్డి,సీనియర్ కాంగ్రెస్ నాయకులు ముల్లి జంగయ్య యాదవ్,మాజీ సర్పంచ్లు బాలగోని నరసింహ గౌడ్, నానావత్ రూప్ సింగ్ నాయక్, బద్దం గోపాల్ రెడ్డి,వేముల సంజీవ గౌడ్, డి సి సి కార్యదర్శి ఉల్లి ఆంజనేయులు యాదవ్,మాజీ బ్యాంక్ డైరెక్టర్ బొక్క ప్రభాకర్ రెడ్డి,పీర్జాదిగూడ మున్సిపల్ వర్కింగ్ ప్రెసిడెంట్ రంజిత్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్లు వేముల సత్తయ్య గౌడ్, వేముల పరమేష్ గౌడ్, బోనకుర్తి అర్జున్ ,మున్సిపల్ ఉపాధ్యక్షులు వేముల గోవర్ధన్ గౌడ్, కీసర గుట్ట ఆలయ మాజీ ధర్మకర్త మెరుగు నరేష్ గౌడ్, ఘనపురం గ్రామ కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు వేముల రాజు గౌడ్,బోడుప్పల్ మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు సమత యాదవ్, మేడ్చల్ నియోజకవర్గం బి- బ్లాక్ మహిళ కాంగ్రెస్ మాజీ అధ్యక్షురాలు బర్ల అనిత,జిల్లా మహిళ కాంగ్రెస్ నాయకురాలు శ్రీలత భద్రు నాయక్, శారద గౌడ్, ఘట్కేసర్ మున్సిపల్ మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు పైళ్ల లత రెడ్డి, మాజీ వార్డు సభ్యులు వేముల శ్రీనివాస్ గౌడ్, మండల సువర్ణ, మండల కృష్ణ గౌడ్, వేముల శంకర్ గౌడ్, నానావత్ సురేష్ నాయక్, బత్తుల రాజు గౌడ్, నాయకులు వేముల మహేశ్వర్ గౌడ్,వేముల పరమేష్ గౌడ్, వేముల భాస్కర్ గౌడ్,తదితరులు హాజరై దేవుని కళ్యాణంలో పాల్గొన్నారు.

## మార్కండేయ నగర్ అభివృద్ధి పనులపై

### ఎమ్మెల్యే కు వినతి



**రాజేంద్రనగర్,అక్టోబర్ 27 (జనంసాక్షి):** మైలార్ దేవ్‌పల్లి డివిజన్‌లోని మార్కండేయ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్, నవోదయ యూత్ అసోసియేషన్ సభ్యులు తమ కాలనీ రోడ్లు, డ్రైనేజీ, రిటర్నింగ్ వాల్ సమస్యలపై ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కి వినతిపత్రం అందజేశారు. ఎమ్మెల్యే వెంటనే స్పందించి జిహెచ్ఎంసి సర్కిల్ ఈఈ నరేందర్‌కి సూచిస్తూ, ప్రజా సౌకర్యాల కోసం పనులు త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మార్కండేయ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు వి. రమేష్, ప్రధాన కార్యదర్శి శ్యాం కుమార్, ఎ.సత్యనారాయణ, సలహాదారులు పి.సూర్యనారాయణ,జి. యాదగిరి, కోట పవన్ కుమార్ పాల్గొన్నారు.

## ఓ.వై.సి జూబ్లిహిల్స్‌లో మీ ఎత్తుగడలు

### చెల్లవు - దూళిపాళ



**రాజేంద్రనగర్,అక్టోబర్ 27 (జనంసాక్షి):** ఓ.వై.సి జూబ్లిహిల్స్‌లో మీ ఎత్తుగడలు, మోసాలు ఇక చెల్లవంటే చెల్లవు అని షేక్‌పేట స్థానిక ముస్లీం యువత స్పష్టం చేస్తున్నారని మణికొండ పురపాలక సంఘం బిఆర్ఎస్ అధ్యక్షుడు సీతారాం దూళిపాల పేర్కొన్నారు. సోమవారం ప్రచార బాధ్యతలు నిర్వహిస్తున్న ఆయన బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం చేపట్టారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలు ఇప్పుడు ఏఐఎంఐఎం పార్టీని విస్మరిస్తూ, అభివృద్ధి పథంలో నడిపిన బీఆర్ఎస్ పార్టీకి మద్దతుగా ఏకమవుతున్నారు.గతంలో ఎమ్మెల్యేగా గోపీనాథ్ చేసిన అభివృద్ధి పనులను గుర్తుచేసుకుంటూ, “ఆపద వస్తే నేనున్న” అని చెప్పిన గోపీనాథ్ కుటుంబానికి ప్రజలు ఇప్పుడు అండగా నిలుస్తామని ముక్తకంఠంతో తెలిపారు. మణికొండ, ముషీరాబాద్ నాయకులు బూత్ 24,25,26,29,30 ప్రాంతాల్లో స్థానిక మహిళలు, యువ నాయకులు, బస్తీ ప్రజలు బీఆర్ఎస్ అభ్యర్థులకు బలమైన మద్దతు ప్రకటించారు.జూబ్లిహిల్స్, షేక్‌పేట ప్రాంతాల్లో ప్రజలు ఇప్పుడు బీఆర్ఎస్ పట్ల విశ్వాసంతో ఉన్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కుంబగళ్ళ ధనరాజ్, అందే లక్ష్మణ్ రావు, షేక్ అరిఫ్, నరేందర్, శ్రీకాంత్, అరిఫ్ పాల్గొన్నారు.

## సంగమేశ్వర దేవాలయంలో కార్తీక భక్తులు



**మొయినాబాద్ అక్టోబర్, 27 (జనంసాక్షి):** సంగమేశ్వర స్వామి దేవాలయంలో భక్తుల సందడి నెలకొన్నది. కార్తీకమాసం మొదటి సోమవారం కావడంతో స్వామి వారిని దర్శించుకునేందుకు జంట నగరాలతో పాటు వివిధ ప్రాంతాల నుంచి వేలాది మంది భక్తులు తరలి వచ్చారు. ఈ సందర్భంగా సోమవారం ఉదయం ఆలయ పూజారులు ఉదయం 4 గంటలకే శివలింగానికి అభిషేకాలు నిర్వహించి ధ్వజస్తంభానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం విచ్చేసిన భక్తులకు క్యూలైన్లో స్వామి దర్శనం సమర్పించారు. కార్తీకమాసం మొదటి సోమవారం కావడంతో సంగమేశ్వర దేవాలయంలో మహిళలు ధ్వజస్తంభం వద్ద కార్తీక దీపాలు వెలిగించారు. శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతాలు, శివ లింగానికి అభిషేకాలు భక్తులు నిర్వహించారు. అదే విధంగా ఆలయ ప్రాంగణంలో విచ్చేసిన భక్తులందరికి వనభోజన కార్యక్రమాన్ని ముర్తుజాగూడ గ్రామానికి చెందిన విక్రమ్రెడ్డి నిర్వహించారు. సంగమేశ్వర దేవాలయ గర్భగుడిలో భక్తులు క్యూలో ఉండి శివలింగానికి ప్రత్యేక అభిషేక పూజలు నిర్వహించారు. దీంతో ఆలయంలో భక్తుల సందడి నెలకొన్నది. విచ్చేసిన భక్తులందరికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పూజారులు స్వామి వారి దర్శనం అనంతరం తీర్థప్రసా దాలు, ఆశీర్వాదం సమర్పించారు. కార్తీకమాసం పురస్కరించుకోని రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఫిషర్ మెన్ చైర్మన్ మహేందర్ ముదిరాజ్, కాంగ్రెస్ నాయకులతో కలిసి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఆయా ప్రాంతాల నుంచి వివిధ పార్టీల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## చలో హైదరాబాద్ నవంబర్ 1న దళితుల ఆత్మగౌరవ నిరసన ర్యాలీ

### ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బంధ్యయ్య




**దోమ అక్టోబర్ 27 (జనంసాక్షి):** నవంబర్ 1న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సోమవారం దోమ మండల కేంద్రంలో సన్నాహక సమావేశం జరిగింది. సందర్భంగా దోమ మండల ఇంచార్జ్ బొంపల్లి వెంకటేష్ మాట్లాడుతూ సిజెఐ గవాయిపై జరిగిన దాడిని ఖండించారు. సిజెఐపై దాడి అంటే దళితులందరిపై దాడి జరిగినట్లే అని అన్నారు.ఈ కార్యక్రమంలో దోమ మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు బంధ్యయ్య, ఉపాధ్యక్షులు బొంపల్లి వెంకటేష్ , దోమ మండల నాయకులు దస్తయ్య, విక్కీ రాములు,శేఖర్, టి శ్రీనివాస్., దస్తగిరి, నర్సింలు. కృష్ణయ్య, మహేష్,కృష్ణ,శ్రీనివాస్, పాల్గొన్నారు.

## మెడికల్ కళాశాల, సమీకృత గురుకులాల తరలింపు ఆపాలి

- మండల తహసిల్దార్ కు కెడీపి జెఎసి మెమొరండం అందజేత

**కొడంగల్, అక్టోబర్ 27 (జనంసాక్షి):** మెడికల్ కళాశాల, సమీకృత గురుకులాల తరలింపు ఆపాలని కెడిపి జేఏసీ కో కన్వీనర్ లు గంటి సురేష్ కుమార్, ఎరన్ పల్లి శ్రీనివాస్‌లు అన్నారు, సోమవారం కోడంగల్ లోని మండల తహసిల్దార్ రాంబాబు కు కెడిపి జేఏసీ ఆధ్వర్యంలో మెమొరండం అందించారు,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మెడికల్ కళాశాల, సమీకృత గురుకులాల ఏర్పాటుతో అభివృద్ధి జరుగుతుందని అనుకుంటే కోడంగల్ ఎమ్మెల్యే ముఖ్యమంత్రి అయిన అభివృద్ధికి నోచుకోవడంలేదన్నారు, మెడికల్ కళాశాల, సమీకృత గురుకులాలు ఇక్కడే ఏర్పాటు చేసే విధంగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలన్నారు, ప్రభుత్వం నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలన్నారు, మెడికల్ కళాశాల, సమీకృత గురుకులాలను ఇక్కడే ఏర్పాటు చేసి మరికొన్ని విద్యాసంస్థలను తీసుకువచ్చి ఎడ్యుకేషన్ హబ్ గా ఏర్పాటు చేయాలన్నారు, ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుందని ఈ ప్రాంత ప్రజలు భావిస్తే తరలింపుతో నిరాశనే ఎదురైందన్నారు.



## చీమలదరి సర్పంచ్ నాసంపల్లి నరసింహారెడ్డి

### జన్మదినోత్సవ వేడుకలు



**మోమిన్ పేట అక్టోబర్ 27 (జనంసాక్షి) :** జాతీ య ఉత్తమ అవార్డు గ్రహీత చీమల దరి మాజీ సర్పంచ్ నాసన్పల్లి నరసింహారెడ్డి జన్మది నోత్సవ వేడుకలు మోమిన్ పేట మండల బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పార్టీ నాయకులు అభిమానులు ప్రజాప్రతినిధుల మధ్యలో ఘనంగా జరుపుకు న్నారు చీమల దరి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పట్టి జాతీయస్థాయి గుర్తింపు సాధించిన మహోన్నత వ్యక్తి నర్సింహారెడ్డి అని పార్టీ నాయకులు కొనియాడారు చీమలు దరి గ్రామంలో ఇంటర్నెట్ సేవలు వాడ వాడలో సిసి రోడ్లు గ్రామమంతా పచ్చదనంతో కళకళ లాడేలా తీర్చి దిద్దిన మహా నాయకుడు నరసిం హారెడ్డి ఉమ్మడి రంగారెడ్డి జిల్లా సర్పంచుల సం ఘం అధ్యక్షుడిగా సేవలందించి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దిన మహా నాయకుడు అని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ అధ్యక్షులు డబ్బాని వెంకట్ నాయకులు మాజీ సర్పంచులు మాజీ ఎంపిటిసి సభ్యులు పిఏసి డైరెక్టర్లు మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ఇతర ప్రజాప్రతినిధులు బిఆర్ఎస్ అభిమానులు పాల్గొన్నారు.

## మోమిన్ పేట మండల పరిధిలో ఎఫ్‌సిఐ ద్వారా పత్తి కొనుగోలు కేంద్రం ప్రారంభం

### మార్కెట్ కమిటీ చైర్మన్ వై మహేందర్ రెడ్డి



**మోమిన్ పేట అక్టోబర్ 27 (జనంసాక్షి) :** దళారుల ఆశ్రయించకుం డాఎఫ్‌సిఐ ద్వారా ప్రభుత్వం పత్తి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిందని గ్రామీణ ప్రాంత రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని లబ్ధి పొందాలని మర్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ వై మహేందర్ రెడ్డి పేర్కొన్నారు సోమవారం మోమిన్ పేట మండల కేంద్రంలో అయ్యప్ప కాటన్ మిల్ ఎస్సీఐ ద్వారా పత్తి కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ పత్తి రైతులు దళారులను ఆశ్రయించకుండా నేరుగా ప్రభు త్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలకు రాము పండించిన పత్తి పంటను తీసుకొచ్చి లాభాలు అర్థించాలని ఆయన సూచించారు రైతు లకు అధికారులు పత్తి కొనుగోలు చేసిన వెంటనే నేరుగా వారి అకౌంట్లోకి డబ్బులు వచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మోహ మ్మద్ సిరాజుద్దీన్ మహంతి స్వామి ఎఫ్‌సిఐ అధికారులు అయ్యప్ప కాటన్ మిల్క్ యజమానులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ చైతన్య పాఠశాలను సీజ్ చేసిన మండల ఎంఈఓ



**ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 27 (జనంసాక్షి):** ఇబ్రహీంపట్నం మున్సిపల్ కేంద్రంలోని మంచాల్ రోడ్డు నందు భారత్ గార్డెన్ కు ఎదురుగా భారత్ పెట్రోల్ బంక్ కు ఆనుకొని ఏర్పాటుచేసిన శ్రీ చైతన్య స్కూల్ స్థానికులు,విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థి సంఘాలు పెట్రోల్ బంక్ పక్కనే ఉండడంతో అనుకోకుండా అగ్ని ప్రమాదం సంభవిస్తే విద్యార్థులకు ప్రాణాలకు పెద్ద ఎత్తున ముప్పు వాటిల్లుతుందని పలుమార్లు ఫిర్యాదు చేసిన జిల్లా, మండల విద్యాధికారులు పట్టించుకోలేదు... దీంతో పలు దినపత్రికల లో వరుస కథనాలు ప్రచురితం కావడంతో జిల్లా అధికారులు, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకుపోవడంతో స్పందించిన విద్యాశాఖ అధికారుల ఆదేశాలతో సోమవారం సాయంత్రం స్థానిక ఎంఈఓ అధికారి హీర్య నాయక్ శ్రీ చైతన్య సీజ్ చేశారు.

## వీధి కుక్కల దాడిలో 55 గొర్రెలు పిల్లలు మృతి



**పెద్దేముల్ అక్టోబర్ 27 (జనంసాక్షి) :** వీధి కుక్కల దాడిలో 55 గొర్రె పిల్లలు మృతి చెందిన ఘటన పెద్దేముల్ మండలం కందనెల్లి గ్రామంలో సోమవారం చోటు చేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం కందనెల్లి గ్రామానికి చెందిన ఒగ్గు సాయప్ప తన గొర్రెలకు కంచ ఏర్పాటు చేసుకొని రోజు మాదిరిగా పెద్ద గొర్రెలను మేపడానికి బయటకి తీసుకువెళ్లారు, వాటి చిన్న గొర్రె పిల్లలను నడవలేక పోవడం వల్ల కంచె లోపల పెట్టి వెళ్లారు. గొర్రె పిల్లలను గమనించిన వీధి కుక్కల కంచె లోపలికి దూరి గొర్రె పిల్లలపై దాడి చేసి 55 గొర్రెలను కొరికి చంపిన చంపాయి . బాధిత రైతు గొర్రెల యజమాని ఒగ్గు సాయప్ప సాయంత్రం గొర్రెల దొడ్డి వద్దకు వెళ్లి చూడగా గొర్రెలన్నీ చెల్లాచెదురుగా పడిచనిపోయి ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.తాను తెలిపిన సమాచారం మేరకు కుక్కలు దాడి చేసి చంపిన సంఘటనలో సుమారు రూ. 2.5 లక్షల వరకు ఆస్తి నష్టం జరిగిందని యజమాని కంటతడి పెట్టుకుని బోరున విలపించాడు.

## శివాలయాలలో ఘనంగా కార్తీక మాసం పూజలు

**శామీర్ పేట (జనంసాక్షి):** ఉమ్మడి మండలంలో ఘనంగా కార్తీక మాసం పూజలు నిర్వహించారు. కార్మిక మాసంలో మొదటి సోమవారం పురస్కరించుకొని ఉమ్మడి శామీర్ పేట మండలంలోని ఆలయాలలో ప్రత్యేక పూజలు చేశారు. ఉదయం భక్తులు పెద్ద ఎత్తున శివాలయాలకు తరలి వెళ్లి ఆయా గ్రామాలలో స్వామివార్లకు అభిషేకాలు చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండల కేంద్రం శామీర్ పేట లో శ్రీ భవాని రామలింగేశ్వర స్వామి (శివాలయం) ఆలయంలో ప్రధాన అర్చకులు గడియారం మురళీధర్ శర్మ ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారికి రుద్రాభి షేకం అర్చన మంత్రపుష్పం చేశారు. భక్తుల గోత్రనామాలతో అర్చన చేయగా భక్తులు స్వామి వారికి పాలాభిషేకం నిర్వహించారు. భక్తులు ఉదయం నుంచి పెద్ద ఎత్తున పాల్గొని ప్రత్యేక పూజలు పాల్గొన్నారు. రాత్రికి ఆయా గ్రామాలలోని శివాలయాల్లో కార్తీకదీపాలను వెలి గించారు. ఉమ్మడి శామీర్ పేట మండలం లోని దేవరయాంల్, అలియాబాద్, తుర్కపల్లి, మజీద్ పూర్, లాల్ గడి మలక్ పేట, జగ్గం గూడా, కొల్తూర్, కేశవరం, మూడు చింతలపల్లి, నాగిశెట్టిపల్లి, లక్ష్మా పూర్, ఉద్దమర్రి, పొన్నాల, బొమ్మ రాజ్ పేట తదితర గ్రామాలలో శివాలయాలకు భక్తులు పెద్ద ఎత్తున తరలివెళ్లి పూజలు చేశారు.



# రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

- తలకొండపల్లిలో సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రం ప్రారంభం
- ఆమనగల్ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ యాట గీత నరసింహా



**తలకొండపల్లి అక్టోబర్ 27(జనంసాక్షి):** రైతుల సంక్షేమమే ప్రథమ కర్తవ్యంగా భావించి కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని ఆమనగల్ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ యాట గీత నరసింహా అన్నారు.తలకొండపల్లి మండల కేంద్రంలో సోమవారం శ్రీనివాస మురుగన్ జిన్నింగ్ మిల్లులో సీసీఐ ఆధ్వర్యంలో పత్తి కొనుగోలు కేంద్రాన్ని ఏఎంసీ డైరెక్టర్స్,సింగల్ విండో చైర్మన్ గట్ల కేశవరెడ్డి, మార్కెట్ అధికారులతో కలిసి ఆమనగల్ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ యాట గీత నరసింహా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..రైతుల సంక్షేమం దృష్ట్యా పత్తి కొనుగోలు కేంద్రాలను సకాలంలో ప్రారంభించామని తెలిపారు.రైతులు బారులు తీరకుండా సౌకర్యంగా పత్తి అమ్ముకునేందుకు కపాస్ కిసాన్ యాప్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకొని నేరుగా సిసిఐ కేంద్రాలకు పత్తిని తీసుకురావలసిందిగా రైతులకు విన్నవించారు.పత్తిలో 8 నుంచి 12 శాతం మేర తేమ ఉండేలా తీసుకువస్తే క్వింటాలుకు రూ,8110 కనీస మద్దతు ధర అందించబడుతుందని పేర్కొన్నారు.పత్తి రైతులు దళారులకు అమ్ముకోకుండా సీసీఐ ద్వారా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏఎంసి వైస్ చైర్మన్ గూడూరు భాస్కర్ రెడ్డి,సింగల్ విండో చైర్మన్ గట్ల కేశవరెడ్డి,జిల్లా మార్కెటింగ్ ఆఫీసర్ రియాజ్,ఆమనగల్ మార్కెట్ కమిటీ సెక్రటరీ శ్రీనివాస్ రెడ్డి,మండల వ్యవసాయ అధికారి రేణుక చక్రవర్తిని,మార్కెట్ సూపర్వైజర్ రాజేశ్వరి,ఏఎంసి డైరెక్టర్లు అంజయ్య గుప్తా,శ్యాంసుందర్ రెడ్డి,వెంకట్ రెడ్డి, శ్రీశైలం,రవీందర్ యాదవ్,సీసీఐ అధికారులు,మురుగన్ జిన్నింగ్ మిల్లు యజమాని సంజీవరెడ్డి,కాంగ్రెస్‌పార్టీ నాయకులు,కార్యకర్తలు,రైతులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి
- బాధితులకు సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



**ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 27 (జనంసాక్షి) :** ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు. సోమవారం ఇబ్రహీంపట్నం ప్రజాభవన్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో యాచారం మండలానికి సంబంధించిన 69 మంది లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ... ఆపదలో కొండంత అండగా సీఎంఆర్ఎఫ్ నిలుస్తుందని చెప్పారు. ప్రతి పేదవాడి కండ్లలో ఆనందం నింపేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి పేదల సంక్షేమం కోసం నిరంతరం పరితపిస్తున్నారని అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన 6 గ్యారంటీలను ఒక్కొకటిగా అమలు చేస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ పథకాలను ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రజా ప్రభుత్వానికి ప్రజలంతా అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో యాచారం తహశీల్దార్ అయ్యప్ప, ఎంపీడీవో రాధారాణి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు మస్కు నరసింహ, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పరిశుద్ధ కార్మికుడు గుండెపోటుతో మృతి

- పారిశుద్ధ్య కార్మికుడి అంత్యక్రియలకు ప్రభుత్వం పదివైలు సహాయం



**జిల్లేడు చౌదరి గూడ అక్టోబర్ 28 (జనంసాక్షి):** బాలకిష్టయ్య అనే పారిశుధ్య కార్మికుడు గుండె పోటుతో మరణించాడని ఎంపీడీఓ ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు . బాలకిష్టయ్య అనే పారిశుధ్య కార్మికుడికి అత్యక్రియలకు పది వైలా రూపాలు అందిచమని వారికి రావలసిన బకాయిలు కూడా చెల్లించామని పేర్కొన్నారు. మృత్తిని భార్య మంగమ్మ కు వితంతు పెన్షన్ కూడా వచ్చేలా చేస్తామని ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు. మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చలివేంద్ర పల్లి రాజు ఎంపీ ఓ హనుమంత్ రెడ్డి ఎంపీడీవోప్రవీణ్ కుమార్ పార్థివ దేహానికి నివాళులర్పించారు.

## పోలీస్ స్మారక దినోత్సవం సందర్భంగా సైకిల్ ర్యాలీ



**హయత్ నగర్, అక్టోబర్ 27 (జనంసాక్షి):** హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీస్ స్మారక దినోత్సవం సందర్భంగా 27.10 .2025న, నేను, సిబ్బంది, విద్యార్థులు, స్థానిక ప్రజలతో కలిసి హయత్‌నగర్ ప్రభుత్వ పాఠశాల, గాంధీ విగ్రహం, ప్రధాన రహదారి, కెప్టెన్ కుక్, పాత హయత్‌నగర్, ప్రభుత్వ ఉన్నత పాఠశాల హయత్‌నగర్ వద్ద సైకిల్ ర్యాలీ నిర్వహించామని హయత్ నగర్ పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగరాజు గౌడ్ తెలిపారు.

## మౌలిక వసతులు కల్పించాలంటూ విజ్ఞప్తి



**అల్వాల్, అక్టోబర్ 27 (జనంసాక్షి):** మచ్చబొల్లారం డివిజన్ కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్ అల్వాల్ పరిధిలోని పలు కాలనీలకు మౌలిక వసతులు కల్పించాలని కోరారు. అల్వాల్ సర్కిల్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఆయన కార్యకర్తలతో కలిసి పాల్గొని డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డికి వినతిపత్రం సమర్పించారు. కాలనీల్లో రోడ్లు, డ్రైనేజ్, వీధి దీపాలు వంటి అవసరాలను వెంటనే పరిష్కరించాలని ఆయన అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో సర్వేశ్ యాదవ్, రాజు పాల్గొన్నారు.

## సీఎం సహాయనిధి పేదలకు వరం

- మేడ్చల్ మార్కెట్ కమిటి చైర్మన్ బొమ్మలపల్లి నర్సింహాయాదవ్



**శామీర్ పేట (జనంసాక్షి):** కాంగ్రెస్ ప్రభుత్వ హాయాంలో సిఎంరేవంత్రెడ్డి పాలనలో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు త్వరగా మంజూరైతున్నాయని దరఖాస్తు పెట్టు కున్న లబ్ధిదారులకు నేరుగా ఇంటికే సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు వస్తున్నాయని మేడ్చల్ మార్కెట్ కమిటి చైర్మన్ బొమ్మలవల్లి నర్సింహాయాదవ్ అన్నారు. సోమవారం తూంకుంట మున్సిపాలిటి బాబాగూడకు చెందిన సింగిరెడ్డి రమణమ్మకు 60 వేలు రూపాయలు అలియాబాద్ మున్సిపాలిటి యాడారంకు చెందిన తురాయి సత్యనారాయణ కు 47,500 వేల రూపాయలు సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎఎంసి చైర్మన్ బొమ్మలపల్లి నర్సింహా యాదవ్ చేతుల మీదుగా అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. మేడ్చల్ నియోజకవర్గంలోనే టిపిసిసి ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రేష్యాదవ్ చొరవతో, సహాకారంతో సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు ఆగకుండా పెద్ద ఎత్తున వస్తున్నాయని చెప్పారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమానికి పెద్దపీట వేస్తుందన్నారు. సిఎం రేవంత్ రెడ్డి ప్రజలకు ప్రజా పాలన అందిస్తున్నారని కొనియాడారు.అనారోగ్యం భారిన పడిన ప్రతి ఒక్కరు సిఎం రిలీఫ్ ఫండుకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. లబ్ధిదారు లకు ఏలాంటి ఇబ్బందులు లేకుండా తెలంగాణ ప్రభుత్వం నేరుగా ఇంటికే చెక్కులను పంపిణీ చేస్తుండన్నారు. ఈ కార్యక్రమంలో అలియాబాద్ మున్సిపాలిటి కాంగ్రెస్ అధ్యక్షుడు తుంకి రమేష్, మూడుచింతలపల్లి మున్సివల్ కాంగ్రెస్ అధ్యక్షుడు దోసకాయల వెంకటేష్, శామీర్పేట సోసైటి డైరక్టర్ తుంకి బిక్షపతి, మాజీ వైస్ ఎంపిపి మండ శ్రీనివాస్రెడ్డి, నాయకులు ముద్దం సంజీవ రెడ్డి, బస్వారెడ్డి, వేణుగోపాల్రావు, యాదగిరి, బాలకృష్ణ పాల్గొన్నారు.

# చితికిన బతులకు అండదండ చిన్న శ్రీశైలం యాదవ్



## అరచేతిని అడ్డుపెట్టి.. జూబ్లీహిల్స్ సూర్యుడ్ని ఆపలేరు

## కేసులు, కొట్లాటాల శ్రీశైలమన్నను ఆపేదా.. నిలిపేదా?

### తాజాగా ఆయనపై కేసులు పెట్టడంపై జూబ్లీహిల్స్‌వాసుల ఆగ్రహం

**ఎస్‌వి (పొలిటికల్ అనలిస్ట్)**

చితికిన బతులకు అండా.. దండా చిన్న శ్రీశైలం యాదవ్ అనేది యావత్ హైదరాబాద్‌లో బాగా ప్రచారంలో ఉన్న విషయం. అయితే, తాజాగా ఆయనపై పోలీసులు కేసులు పెట్టడంపై జూబ్లీహిల్స్ వాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కేసులు ఆయనకు ప్రజల్లో ఉన్న అభిమానాన్ని ఏమీ చేయలేవు. ఈ పరిణామాన్ని అర చేతిని అడ్డు పెట్టి, జూబ్లీహిల్స్ సూర్యుడు చిన్న శ్రీశైలంను ఆపలేరని అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. కేసులు, కొట్లాటాల శ్రీశైలమన్నను ఆపేదా... నిలిపేదా అంటూ వ్యాఖ్యానిస్తున్నారు.

**బీదసాదల బీసీ బిడ్డ.. చిన్న శ్రీశైలం**

హైదరాబాద్ మహానగర గడ్డపై పీజేఆర్ తర్వాత బీసీల ప్రజాప్రతినిధిగా ఎదిగే అవకాశం చిన్న శ్రీశైలంకి రావడం ఇటు బీసీ వర్గాల్లోనూ... అటు మైనార్టీ, నిమ్నవర్గాల్లో కూడా హర్షం వ్యక్తం అవుతున్నది. ఆయన తెగువ ఉన్న లీడర్... తెగింపు ఉన్న పొలిటిషియన్. తనను నమ్ముకున్న ప్రజలకు అండగా నిలిచేందుక ఎంతటిదాకా అయిన వెళతారు. అటువంటి నేత కుమారుడికి కాంగ్రెస్ పార్టీ జూబ్లీహిల్స్ బై ఎలక్షన్స్ లో టికెట్ ఇవ్వడంతో యావత్ బీసీ ప్రజానీకం స్వాగతిస్తున్నది. స్థానిక నేతగా, అన్ని వర్గాలకు సుపరిచితుడిగా చిన్న శ్రీశైలంకు ఆ ప్రాంతంలోని ప్రజల్లో మంచి గుర్తింపు ఉంది. యాదవ సామాజిక వర్గానికి చెందిన చిన్న శ్రీశైలం యాదవుకి బీసీ వర్గాల్లో పట్టుంది. అంతేకాకుండా హైదరాబాద్ నగరంలో మెజారిటీగా ఉన్న ముస్లిం మైనారిటీ వర్గాలు కూడా ఆయన్ను, ఆయన కుమారుడిని తమవాడిగా భావిస్తుండడం గమనార్హం. ఎందుకంటే, గడచిన ఎన్నికల్లో ఆయన



కొడుకు నవీన్ యాదవ్ కి వచ్చిన ఓట్ల శాతం అత్యధికంగానే ఉన్నది. ప్రస్తుతం జూబ్లీహిల్స్ ఎన్నికల్లో ఆయన కుమారుడు, యువ నాయకుడు నవీన్ యాదవ్ గెలిచే అవకాశం ఉన్న నేపథ్యంలో చిన్న శ్రీశైలంపై ఈ కేసులు... బైండోవర్లు చేస్తున్న సర్వత్రా చర్చనీయాంశం అవుతుంది. అయితే, ఇవి ఏవీ వారి గెలుపును ఆపలేవన్న విషయం అందరూ తెలుసుకోవాలి.



## ఘనంగా కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం



హైదరాబాద్ (జనంసాక్షి) : జూబ్లీహిల్స్ నియోజకవర్గం బోరబండ డివిజన్ సైట్-3, బాబా శైలని నగర్‌లో కాంగ్రెస్ పార్టీ ఇంటింటి ప్రచారం ఘనంగా జరిగింది. మాజీ రాజ్యసభ సభ్యుడు హనుమంతరావు, పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, జూబ్లీహిల్స్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నవీన్ యాదవ్ పాల్గొన్నారు. ఇంటింటికీ చేరుకుని ప్రజలతో ఆత్మీయంగా మాట్లాడిన యశస్విని రెడ్డి, నవీన్ యాదవ్.. రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలు, మహిళా సంక్షేమ పథకాలు, ఉచిత విద్యుత్, యువతకు ఉద్యోగ అవకాశాలు వంటి వాటిని ప్రజలకు వివరించారు. ప్రజల ఆశీర్వాదంతో ఈసారి జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్‌ని భారీ మెజారిటీతో గెలిపించి, అభివృద్ధి, సేవల పథం కొనసాగించేందుకు అందరూ కలిసి కృషి చేయాలని కోరారు. ఇంటింటి ప్రచారంలో స్థానిక నాయకులు, మహిళా నాయకులు, యువత భారీగా పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్‌లో టాప్ గేర్‌లో బీఆర్ఎస్

## స్టార్ క్యాంపెయినర్స్‌తో దూసుకెళ్తున్న గులాబీ శ్రేణులు

హైదరాబాద్ (జనంసాక్షి) : బీఆర్ఎస్ ప్రచారం ముమ్మరమైంది. బీఆర్ఎస్ ప్రచార దూకుడును చూసి కాంగ్రెస్ శ్రేణులు వెలవెలపోతున్నాయి. బిజెపి శ్రేణులు బీఆర్ఎస్‌కు అందనంత దూరంలో ఉన్నారు. సోమవారం వెంగళ్రావు నగర్ డివిజన్ పరిధిలోనీ సిద్ధార్థ నగర్ AGకాలనీలో జూబ్లీహిల్స్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మాగంటి సునీత గోపినాథ్ ప్రచారంలో పాల్గొన్నారు. వీరితో పాటు రాష్ట్ర రవాణా శాఖ మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్, మాజీ జడ్పీ చైర్ పర్సన్ తుల ఉమా, ప్రముఖ న్యాయవాది, స్థానిక కార్పొరేటర్ దేదీప్య విజయ్‌తో కలిసి ప్రచారంలో పాల్గొన్నారు. అడుగడుగునా ప్రజలు బ్రహ్మరథం పడుతూ సునితమ్మ విజయానికి కృషి చేస్తామని హామీ అందించారు. గోపన్న సేవలను ఎన్నటికీ మరిచిపోమని నియోజకవర్గం ఇంత అభివృద్ధి పథంలో ఉండడానికి వారి సేవలే కారణమని ఈ సందర్భంగా కాలనీవాసులు గుర్తు చేసుకున్నారు.



**ఎర్రగడ్డ డివిజన్‌లో ఇంటింటి ప్రచారం**

జూబ్లీహిల్స్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మాగంటి సునీత గోపినాథ్, మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి, బోధన్ మాజీ ఎమ్మెల్యే షకీల్ సతీమణి అయేషాలతో కలిసి సోమవారం ఎర్రగడ్డ డివిజన్ పరిధిలోని నటరాజ్, బంజారా నగర్, గౌతంపూరి కాలనీలో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. జూబ్లీహిల్స్ బరిలో గులాబీ జెండా ఎగరవేయడమే లక్ష్యంగా గడపగడపకు ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, మహిళలు, కార్యకర్తలు పాల్గొన్నారు.





# నవీన్ యాదవ్ గెలుపు కోసం ప్రముఖుల ప్రచారం



**జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల నేపథ్యంలో టీపీసీసీ ఆధ్వర్యంలో టూరిజం ప్లాజాలో జరిగిన సమీక్ష సమావేశంలో పాల్గొన్న టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి..**

మినిస్టర్ క్వార్టర్స్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్ నేతృత్వంలో జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని యూసుఫ్‌గూడా డివిజన్‌కి సంబంధించి కాంగ్రెస్ పార్టీ నేతల కీలక సమావేశం





**జూబ్లీహిల్స్ క్లబ్‌లో క్రైస్తవ ఆత్మీయ సమ్మేళనంలో పిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్,మంత్రులు పొన్నం ప్రభాకర్,అడ్లూరి లక్ష్మణ్ కుమార్, రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్, ఏఐసీసీ ఇన్చార్జి సెక్రటరీ విశ్వనాథన్, క్రిస్టియన్ మైనార్టీ వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మన్ దీపక్ జాన్ , ఏఐసీసీ సెక్రటరీ సంపత్ కుమార్**



**హైదరాబాద్ మహానగర అభివృద్ధికి కాంగ్రెస్ చేసిన కృషిని ఓటర్లకు గుర్తు చేసిన మంత్రి సీతక్క**

